# ఆదర్శం

**ఎం.బి.ఎ. పాసయిన శుభసందర్భంలో శ్రీమంతుల పుత్రుడయిన నిశాంత్...ఆగర్భ శ్రీమంతులయిన అతని మిత్రులు హిమాలయాల టూర్‌కి వచ్చారు.**

**చైనా ఆధీనంలోని టిబెట్టు ప్రాంతానికి చెందిన మానస సరోవరం, కైలాస శిఖరము కూడా దర్శించాలని ప్రభుత్వ అనుమతి తీసుకొని వచ్చారు.**

సూర్య కిరణాలు ప్రసరించినంత మేర హిమశిఖరాలు వెండి కొండలుగానూ....శిఖర పార్శ్వ భాగాలు బంగారం తాపడం చేసిన అంచులుగాను మెరిసిపోతున్నాయి...

అందమైన లోయలతో.....కాళీగంగా ప్రవాహంతో... ఉరుకులు పరుగులతో దూకిపడే జలపాతాలతో...పొడుగైన దేవదారు వృక్షాలు గిరిరాజు మెడలో వెలిగిపోయే పచ్చల హారంగాను.... హిమాలయాల ప్రకృతి అత్యున్నత సౌందర్య శోభను చూస్తుంటే....మనసుకు ప్రశాంతంగా... ఏదో దివ్యలోకాలను చూస్తున్న అనుభూతి కలుగుతోంది.

మానస సరోవరంలో నీలి వర్ణంలో స్వచ్ఛముగా కనిపించే నీరు... ఝుంఝూమారుతానికి తీరానికి కొట్టుకునే అలల తీరు వర్ణింపనలవికానంత అందంగా ఉన్నాయి...

ఇక కైలాస శిఖరప్రాంతం భూతలస్వర్గంగా ఉంది... ఆ శిఖర దర్శనంతో అలౌకికానంద భరితులయ్యారు నిశాంత్ అతని మిత్రులు...

మానస సరోవరానికి దారి అతిక్లిష్టమైన మార్గాలలో, పర్వత సానువులలో...అడవులలో... నదీ మార్గాలతో కొనసాగుతూ అత్యంత ప్రమాద భూయిష్టమైనదయినా అందరూ ఉత్సాహంగా... ఉల్లాసంగా ప్రయాణం సాగించారు.

వెళ్లేటప్పుడు ఎంతో ఆనందంగా.. ఆహ్లాదంగా అన్పించిన ఆ ప్రయాణం తిరిగి వస్తుంటే... ఏదో వెలితిగా... అత్యంత ఇష్టమైన దాన్ని వదలలేక వదిలి వస్తున్నంత నిరాశగా.. దిగులుగా సాగింది.

మనసంతా ఏదోలా అయిపోయింది. ఆ ప్రకృతి రమణీయతను వదిలి రావాలనే లేదు. వాళ్లెవరికీ కూడా...అయినా తప్పదు కదా!

దాదాపు హిమాలయాల పాదపీఠాన ఉన్న ఆశ్రమం చూడటానికి వెళ్లారు నిశాంత్, మిత్రులు...

ఆ ఆశ్రమంలో చాలా మంది సాధువులు... మునులు ఉన్నారు. ఆశ్రమానికి అనుబంధంగా వ్యవసాయ క్షేత్రం ఉంది. ప్రక్కనే ఉన్న గ్రామవాసులు కొందరు ఆశ్రమ వాసులుగా ఆశ్రమంలోనే ఉండి పోతారు. సాధువులకు....మునిపుంగవులకు సేవలు చేస్తూ...వాళ్ల అవసరాలు చూస్తూ.... వీళ్లు ఆడవాళ్లే ఎక్కువ...

మగవాళ్లు వ్యవసాయ పనులు చేసుకుంటూ....పండించిన పంటను హిమాలయాల దిగువన ఉన్న చిన్న పాటి పట్నానికి చేరవేసి...వాళ్లకు కావాల్సిన సరకులు తెచ్చుకుంటారు. వాళ్లకి ఎటువంటి వాహనాలు ఉండవు... బస్తాల్లో వేసుకొని నాలుగైదు బస్తాలు వీపుకు కట్టుకొని పోతుంటారు. ఎంతటి కష్టజీవులు! అనిపిస్తుంది....

ఆశ్రమంలో అమ్మాయిలు చలాకీగా...చురుకుగా తిరుగుతూ... వచ్చిపోయే సాధువుల...యాత్రికుల అవసరాలు చూస్తుంటారు...

నక్షత్రాల్లా మెరిసే చిన్ని కళ్లతో....మంచుకొండల మీద నివాసం మూలాన...శ్వేత వర్ణపు ఛాయలో...మిసమిసలాడే యవ్వనంతో....జంట శిఖరాల్లాంటి పయోధరాల చుట్టూ...పల్చటి ఆచ్ఛాదనతో...ఆకాశమంత విశాలమయిన జఘనభాగము...లేదనిపించే పిటికెడు నడుముతో...చకచకా వాళ్లు తిరుగుతుంటే మనసు వ్వన లాగినట్లయ్యింది అంత చలిలోనూ ...ంత్ మిత్రులకు...

...ాంత్‌తో అదే అన్నారు..."ఆహా! ఏమందం వీళ్ల ...ప్రకృతి ఒడిలో పెరిగిన స్వచ్ఛమైన అ ...రం కదూ! ఎంత చూసినా తనివితీరడం ..." అన్నాడొక మిత్రుడు...

ఒక్కసారి ఆ సోయగాల సొగసులు తాకి చూస్తే ఎంతబాగుండు... మరో మిత్రుడు

నిశాంత్ నించి ఎటువంటి కామెంట్ రాకపోవడంతో తిరిగి చూశారు. నిశాంత్ అక్కడలేడు...

ఆశ్రమంలోకి వెళ్లినట్లున్నాడు అనుకుంటూ అందరూ లోపలికి వెళ్లారు.

ఆశ్రమం గోడల మీద అనేక రకాల చి...టాలు ఉన్నాయి...అందులో ఉండే ఋషులు... మునీంద్రులు... కొన్ని వందల ఏళ్ల క్రితం ఆ ఆశ్రమాన్ని స్థాపించారని.... వాళ్ల ప్రక్కనే నిలబడ్డ ఓ యువకుడు నిశాంత్‌కి చెప్తున్నాడు.

అతని కొక్కడికే కొద్దిగా ఇంగ్లీషు వచ్చులాగుంది... మిగిలిన వాళ్ల భాషవేరు. కేవలం భావ ప్రకటనతోనే యాత్రికులను ఆదరిస్తుంటారు... ఒక సాధువుకి మాత్రం చాలా భాషలు వచ్చు. ఆయన బెనారస్ హిందూ యూనివర్సిటీలో ఫిలాసఫీ ప్రొఫెసర్‌గా 50 ఏళ్లక్రితం పనిచేశా...తెలిసింది... తేజస్సుతో వెలిగిపోతూ ప్ర...తంగా ఉంటాడాయన....

కొన్ని వందల ఏళ్ల నుంచి తపమొనరించే తపోధనులు ఈ హిమగిరుల్లో ఎందరో ఉన్నారు. కానీ ఎప్పుడో కానీ... ఏ అదృష్టవంతులకోగానీ వాళ్ల దర్శనభాగ్యం కలగదు.... ఆ యువకుడు చెప్పుకుపోతున్నాడు.

అతని మాటలు శ్రద్ధగా వింటూ ఆ చిత్రపటాల వైపే చూస్తున్నాడు నిశాంత్.

అన్ని మతాల సారాన్ని ఔపోసన పట్టిన పీఠాధిపతి భావాలు పొందుపరచిన కవితలు ఒక్కొక్క చిత్రం కింద ఉన్నాయి... నిశ్చలుడై కూర్చున్న బుద్ధుని రూపం...

పాలరాతి మఠం, పవిత్ర శిలాపీఠం
బోధిపాదపం బుద్ధ విగ్రహం
ముండిత మండిత యతీంద్ర బృందం
అనర్ఘ రత్నం అహింసా సూత్రం...

# డా|| మోక్షగుండం గురుప్రసాద్‌రావు



మరో చిత్రంలోని మంత్రం ...
సోహం సోహం సోహం నాదం
ప్రణవనాదం సంఘోషిత వేదం
తత్వమసి మహాసూత్ర భాషణం
గురు శంకర బద్ధాద్వైత మతం
మూడవ చిత్రంలోని సత్యం ...
గీతా కుసుమ సుగంధ మరందం
వేదసార సంస్పురణ ప్రబంధం
ఆర్ష భాష్య సంస్కృత సమాజం
అతి పురాణవైదిక మత భూజం
నాల్గవ చిత్రంలోని క్రీస్తు రూపం ...
వీపున మోపై లోకుల పాపం
పాపులకై పరమాత్ముని త్యాగం
చిందిన రక్తం చిరుదరహాసం
అందరి కోసం కరుణా శ్వాసం
ప్రభువు కన్నుల వెన్నెల వర్షం
అభయమై జగమంతా హర్షం
చివరి చిత్రంలోని భావం....

అరేబియా ఎడారిలో ఆధ్యాత్మిక ఒయాసిస్సు 'అల్లా' చల్లని చూపులు వెల్లి విరియు తొలి ఉషస్సు. ప్రవక్త చూపిన మార్గం... ప్రపంచాన శాంతిదుర్గం...

పంచేంద్రియాలు, ఒకటొకటిగా ఘోషిస్తున్నట్లు నిశాంత్‌లో ఏదో అలజడి...సర్వ మానవ సమానత్వం కోసం ఏదో తెలియని తహ...తహ... ఎవరో మహానుభావుడి ప్రబోధనలు...

చిత్ర విచిత్ర భావనలు...అతడి హృదయాన్ని తట్టిలేపుతున్నాయి...ఆత్మానాత్మ విచారం మొదలయింది... ఆధ్యాత్మిక భావతరంగాలు ఉవ్వెత్తున ఎగసి పడుతున్నాయి...

అతను కళ్లు మూసుకొన్నాడు...

కనుల ముందు తన సమాజం... సాక్షాత్కరించింది.... మత వివాదాలు చెలరేగడం...కులాల మధ్య చిచ్చు రగులుకొనడం.... వాటి మధ్య సామాన్య మానవులు...బలహీనులు... బలికావడం... దోపిడీకి... దౌర్జన్యానికి... అరాచకానికి గురికావడం...

అంతస్తుల అంతరాలు... ధనవంతులు మరింత భాగ్యవంతులుగాను... పేదలు నిరుపేదలుగా మారడానికి దోహదపడే సమాజ పరిస్థితులు... అలాంటి పరిస్థితులని తమ కనుకూలంగా మార్చుకోగలిగిన అహంభావులు...

ప్రపంచంలో డబ్బుకి తప్ప మరిదేనికీ స్థానం లేదన్నంతగా మారిపోయిన కాలం... దానితో పరుగుదీయలేక... నిస్సహాయంగా.... నిర్జీవంగా చూస్తూ... నిర్వీర్యుడుగా మారిపోతున్న బలహీనుడు... ఆ దీనుడిని చూసి... తనకు పట్టపగ్గాలు లేవన్నట్లు మింటి కెగసిన అవినీతి.... అక్రమాలు జంటచక్రాలుగా... దుర్మార్గం.... దౌర్జన్యం.... అరాచకం... దోపిడీ... హింసలనే పంచగుర్రాలుగా కట్టిన రథంతో... ధనమదాంధకారంతో మిడిసిపడే అహంకారులు విచ్చలవిడిగా సంచరించే ఆ సంఘాన్ని... సమాజాన్ని... హేయమైన ఆ జీవితాలన్ని కళ్లముందు కదలాడి కదిలిపోయాడతను...

కదిలికే లేకుండా నిలబడిపోయిన నిశాంత్‌ని కుదిపి అడిగారు...

నిశాంత్! ఏమిటా దీర్ఘాలోచన. మనం ప్రయాణం కావల్సి ఉంది...

నేను రాను. మీరు వెళ్లిపోండి... అన్న నిశాంత్ మాటకి అవాక్కయ్యారు...

రావా! ఇక్కడుండి ఏంచేస్తావు! ఆశ్చర్యంగా చూశారతన్ని...

ఏమో! కానీ నేను మాత్రం ఇక్కడి నుంచి ఆ కుళ్లు సమాజంలోకి రాదల్చుకోలేదు... కచ్చితంగా చెప్పాడు...

ఇదేమిటి. వీడిలా మారిపోయాడు... విచిత్రంగా ఉన్నాయి అతని మాటలు మిత్రులకు...

"ఇక్కడ ఉన్న అమ్మాయిల అందాలకు బందీ అయ్యాడేమో!"

ఒక మిత్రుడు నవ్వుతూ అన్నాడు...

అతన్ని మింగేసేలా చూశాడు నిశాంత్... ఆ చూపుల్లో జ్వాలలు...ఉన్నట్టుండి వాతావరణం సీరియస్‌గా మారడంతో ఏం చెయ్యాలో తోచలేదు వాళ్లకి.

నిశాంత్‌ని ఎంత బ్రతిమలాడినా వాళ్లతో ప్రయాణానికి ఒప్పించలేక పోయారు...

ఇక్కడ ఉండటానికి కారణమేమిటి అన్నది కూడా తెలుసుకోలేక పోయారు. ఉన్నట్లుండి అతనిలో మార్పు అర్థం కాలేదు... వాళ్లకి...

హిమగిరి సొగసులు... పులకించెను తనువులు... అంటూ పరవశించిపోతూ ఇక్కడే ఉండిపోతానంటే అక్కడ మీ అమ్మా, నాన్నలు ఏం కావాలి! ఒక్కగానొక్క కొడుకుని వదిలి వాళ్లు

ఉండగలరా! వాళ్లకి ఏమని చెప్పమంటావు... చివరి ప్రయత్నంగా మరోసారి అడిగారు.

నా నిర్ణయంలో మార్పు లేదు. రావాలనిపించినప్పుడు వస్తానని మా పేరెంట్స్‌కి చెప్పండి ...'' అన్నాడు ... అతని చూపంతా ఆ చిత్రాలవైపే ఉంది ... ఆ చూపుల్లో చిత్రమైన భావాలు ...

చేసేది లేక నిశాంత్ రాకుండానే అందరూ తిరిగి వెళ్లిపోయారు.

నిశాంత్ రాలేదని తెలిసి అతని తల్లిదండ్రులు మ్రాన్పడిపోయారు....

జీవితంలో ఏం అనుభవించాడని, జీవితం పట్ల అంత అయిష్టాన్ని, విరక్తిని పెంచుకున్నాడు!

వాడికి ఇక్కడ ఏం తక్కువ జరిగిందని సన్యాసులతో సహజీవనం పట్ల ఆకర్షితుడయ్యాడు!

మనసుకి ఏం అశాంతి కలిగిందని జీవితం పట్ల వైరాగ్యం పెంచుకున్నాడు!

ఎంత ఆలోచించినా వాళ్ళకు కారణాలు కనిపించలేదు. పోనీ భగ్న ప్రేమికుడయ్యాడా అంటే .... వాడు ఏ అమ్మాయికి మానసికంగా దగ్గరయ్యే మార్గాలే లేవు.

కారణం... మామ కూతురు మరదలు అయిన సాహితి అతని కాబోయే భార్యగా అందరికీ తెలుసు. నిశాంత్‌కి కూడా సాహితి పట్ల ఇష్టమే. కానీ ... వ్యతిరేకత ఏ మాత్రం లేదు తమకు తెలిసినంతవరకు.

తమకు తెలియని కథేమయినా కొడుకుకి ఉంటే అతని మిత్రులకయినా తెలిసి ఉండాలి కదా!

అలాంటిదేమీ తమకు తెలిసినంతవరకు లేదని కచ్చితంగా చెప్పారు.

పరిపరివిధాల ఆలోచించినా కొడుకు మనసులోని అంతర్గత సమస్య ఏమిటో అంతుపట్టలేదు వాళ్ళకి.

నిశాంత్ హిమాలయాల్లోనే ఉండిపోయాడని ... తిరిగి ఇప్పట్లో రానన్నాడని తెలిసి మేనత్త ఇంటికి వచ్చింది సాహితి.

"నేను విన్నది నిజమా అత్తయ్యా!" అడిగింది. అవునని తలూపింది నిశాంత్ తల్లి.

నేను నమ్మను! ఆడపిల్ల కనిపిస్తే అల్లరి మాటలతో ... చిలిపి కామెంట్లు చేసే బావ సంగతి నాకు తెలీదా! వాళ్ళ ఫ్రెండ్స్‌ని బాగానే ఫూల్స్‌ని చేశాడు. కొంతకాలం ఒంటరిగా అక్కడ ఉండిపోవాలనిపించి ఉంటుంది'' అంటూ తేలిగ్గా కొట్టిపారేసింది. మేనకోడలి మాటల్లో కూడా నిజముంది. తల్లి, తండ్రిని, ఫ్రెండ్స్‌ని ఒక ఆటపట్టిద్దామనుకుని ఉంటాడు. ఆ ఊహ రాగానే మనసు కుదుటపడింది నిశాంత్ తల్లి, తండ్రికి.

"నేను వెళ్ళి బావను తీసుకువస్తాను. అలాగే మా వైద్యానికి కావలసిన ఎన్నో అరుదైన మూలికలు హిమాలయ ప్రాంతాల్లో దొరుకుతాయి... స్వామి కార్యము, స్వకార్యమూ పూర్తిచేసుకుని వస్తానత్తా!'' అంది సాహితి. ఆమె ఆయుర్వేద మెడిసిన్ ఫైనలియర్ చదువుతోంది.

"ఎలాగయినా వాడిని తీసుకొచ్చావంటే ... వెంటనే ముహూర్తం పెట్టించి వాడిని నీ చేతుల్లో పెట్టి నేను నిశ్చింతగా ఉంటాను'' అంది ఆమె మేనత్త.

పరాయి ఆడదానివైపు కన్నెత్తైనా చూడదు మావారు అని చెప్పింది పద్మజ తన స్నేహితురాలితో ఏం? ఆయన అంతగుణ వంతుడా?

కాదు మా వారు పుట్టుగుడ్డి.

సుదా శివరామకృష్ణ
తెనాలి



★ ★ ★

ఆశ్రమంలో ఒంటరిగా ఉన్న నిశాంత్‌ని చూసిన సాధువు "ఒక్కడివే ఉన్నావేం నాయనా! నీ మిత్రులేరి!'' పలకరించాడు... వెళ్లిపోయారని చెప్పాడు నిశాంత్... మరి నువ్వుండిపోయావేం అన్నట్లు చూశాడు సాధువు... "నాకు ఇక్కడే ఉండిపోవాలనుంది'' తల వంచుకుని చెప్పాడు నిశాంత్...

ఐదు నిమిషాల పాటు నిశితంగా అతన్నే చూశాడు సాధువు...

"కామిగానివాడు మోక్షగామి కాలేడు నాయనా! సంసార సౌఖ్యములను సంపూర్ణముగా అనుభవించి —రాగద్వేషాలకు అతీతంగా.... మమకారానుబంధాల సంకెళ్ళలో బందీవి కాకుండా తామరాకు మీద నీటి బొట్టు చందమున నీ కర్తవ్యమును నిర్వహించి తిరిగి వచ్చినగాని ఇక్కడ ప్రశాంతంగా మనలేవు నాయనా!'' అన్నాడు ప్రశాంతమయిన చూపులతో మాట్లాడలేదు నిశాంత్ అతని చూపులు ఆశ్రమం బయట కొండ దిగుతున్న గ్రామస్థుల మీద ఉండడం గమనించిన సాధువు.

"కష్టజీవులు ... శ్రామిక జీవులు ఎక్కడయినా ఉంటారు!'' అన్నాడు అర్థయుక్తంగా నవ్వుతూ.

"ఈ కష్టజీవులు తమ కోసమే శ్రమపడుతున్నారు —వాళ్ళశ్రమని దోచుకునే వాళ్ళెవరూ లేరు. వీళ్ళ స్వేచ్ఛ, స్వాతంత్ర్యం... ఆ జనారణ్యంలోని దీనులకు —బలహీనులకు ఎక్కడిది...! కాపిటలిస్టుల చేతుల్లో దోచుకోబడడమే వాళ్ళ జన్మ హక్కని భగవంతుడు వాళ్ళ నుదుటన తరతరాలుగా... యుగ యుగాలుగా వ్రాస్తున్నాడు.

సంఘంలోని ఆ వ్యవస్థ ఎప్పటికీ మారదు. ... మార్చేవాళ్ళెవరూ లేరు... రారు...

సంవత్సరాల తరబడి కష్టపడినా వాళ్ళ శ్రమకి ఫలితం ఏం దొరుకుతుందోనని ఆలోచిస్తే....

క్యాపిటలిస్టుల మధ్య పోటీలో నలిగిపోయేది వాళ్ళే! మత కలహాల చిచ్చులో మాడిపోయేది వాళ్ళే!... కక్షలు... కార్పణ్యాల మధ్య బలి పశులుగా మారేది వాళ్ళే! ... ఆర్థికంగా వెనుకబడిన స్త్రీలు ... పిల్లలు వాళ్ళ జీవితాన్ని పణంగా పెట్టి కర్మాగారాల్లో నిరంతర శ్రమకి గురయినా వాళ్ళు పొందే స్వలాభం ఎంత?... చాలీచాలని తిండి... అనారోగ్యం... నిరక్షరాస్యత మూలంగా పెరిగిపోయిన మూఢ విశ్వాసాలు... ! వాళ్ళని వాళ్ల జీవితాల్లో ఏనాటికయినా మార్పనేది వస్తుందా అనిపిస్తుంది... నిరంతర కష్టాలు... కడగళ్ళ నుంచి ఎప్పటికయినా బయటపడతారా అనిపిస్తుంది....'' తనలో తను మాట్లాడుకుంటున్నట్లుగా అంటున్న నిశాంత్ మాటల్లోని తపన సాధువుకి అర్థమయింది.

దీనుల... అసహాయుల పట్ల అతనికున్న సానుభూతి... దోపిడీ వ్యవస్థ పట్ల అతనిలో పేరుకుపోయిన అయిష్టతే అతన్ని ఇక్కడ ఉండిపోయేలా చేసిందనేది అర్థమయింది...

మరో సిద్ధార్థుడిలా... ఈ కలికాలంలో కూడా ఆలోచించగల వ్యక్తిలా ఉన్నాడు ఇతను...

కానీ బుద్ధుడిలా సర్వసంగపరిత్యాగియై ఇతను సాధించేదేముంది... ఈ కాలానికి మత పట్ల విశ్వాసం... నమ్మకం... భక్తి ఎవ్వరికీ లేవు...

అహింసా సూత్రాలని అనుకరించడమంటే ... వెర్రివాడిని చూసినట్లు చూస్తారు...

దుర్మార్గాన్ని... దౌర్జన్యాలని విడనాడమంటే... పిచ్చివాడికింద జమ చేస్తారు...

ప్రతి మనిషిని ... సాటి మనిషిగా ఆదరించి ... సహాయం అందించడమంటే ఆ చెప్పిన వ్యక్తినే ముందు తుదముట్టించి చేతులు దులుపుకోగలిగిన దుష్ట సంప్రదాయం వేళ్ళూనిపోయిన సమాజం నేటిది...

మత బోధనల వల్ల మనుషులు మారే కాలం కాదిది... స్వయంగా చేసి చూపించి సాధించి తన బాటనే నలుగురిని నడిపించేలా చేయగల సామర్థ్యం పెంచుకుని సమసమాజ స్థాపనకు నాంది పలకాలి.

ఈ పని చేయగల సమర్థుడితడే... కానీ అతనిలో నిర్లిప్తతని పారద్రోలి ... ఉరకలు వేసే ఉత్సాహం నిలువెల్లా నింపి ....వెలుగు మార్గం వైపు నడిపించే కరదీపికగా ఒకరు కావాలి!

పేషెంట్: ఏంటీ నాకు మళ్ళీ ఆపరేషన్ చేస్తున్నారా?
నర్స్: అవునండీ... డాక్టర్‌గారి వజ్రపుటుంగరం మీ పొట్టలో జారిపోయిందట.

బాబూరావు
పెద్దకొత్తపల్లి



అ[illegible]లో ఉత్తేజం నింపి నవ సమాజం వైపు అడుగు[illegible] వేయించే వ్యక్తి రావాలి!

నిశాంత్ భావాల పట్ల సాధువు ఆలోచనలావిధంగా సాగాయి... దేనికైనా కాలం రావాలి ...! అనుకున్నారు సాధువు

* * *

ఆశ్రమానికి వచ్చిన సాహితికి వారం రోజుల తర్వాత నిశాంత్ కన్పించాడు ... ఎత్తైన వేదిక మీద కనులు మూసుకొని నిశ్చల ధ్యాస నిమగ్నుడై ...

పలకరించాలని ప్రయత్నించి, మళ్ళీ ఎందుకో విరమించుకుంది సాహితి. ముందు స్వామిజీని (సాధువుని) కల్సుకుని ఆయన అభిప్రాయం విని... తన నిర్ణయం చెప్పి అప్పుడు...

తరువాత రెండు రోజులకి సాధువు ఆశ్రమానికి వచ్చారు. అంజలి ఘటించి తను వచ్చిన పని వివరించింది.

మొదటిది నిశాంత్‌ని తన వెంట తీసికెళ్ళడము. రెండవది హిమగిరులలో దొరికే అమూల్య మూలికలను కనుక్కొని తీసికెళ్ళడమూ..

[illegible]నువ్వు వచ్చిన రెండు పనులలో మొదటిది వదిలిపెట్టి, రెండో ప్రయత్నం సాగించు. అది ముగిసేలోగా.. మొదటి ప్రయత్నం సానుకూలం కావచ్చు" అన్నారు.

అలాగే నంటూ తలవూపి నమస్కరించి, పాదాభవందనం చేసింది సాహితి.

"మనోభీష్ట సిద్ధిరస్తు... !" అంటూ మౌనంగా ఆశీర్వదించారు సాధువు.

ఆశ్రమంలోని అమ్మాయిల సహాయంతో తనకు కావాలసిన మూలికలు దాదాపుగా సాధించింది.

అల్లోపతి వైద్యంలో నయం కాని ఎన్నో వ్యాధులను సహితం తగ్గించగలిగే అపురూపంగా... అరుదుగా దొరికే మూలికల వివరాలు.. వాటిని వాడే విధానాలు కూడా ఆమెకి తెలియచేశారు స్వామిజీ.

ఒక రోజు

కొండ దిగువన కాళ్ళిగంగా ప్రవాహపు ఒడ్డున దొరికే మూలికల కోసం.. ఇద్దరు ఆశ్రమవాసుల తోడుగా వెళ్ళింది సాహితి. తిరిగి వస్తూ... కొండపైకి దాదాపుగా ఎక్కేసమయాన, కాలి కింద మంచుగడ్డ ఒక్కసారిగా కదిలింది.

భయంతో నోరు పెగలలేదు సాహితికి. వెంటవచ్చిన ఇద్దరూ గట్టిగా కేకలు వేశారు.

సమీపాన దిమ్మె మీద నిమగ్నంలో ఉన్న నిశాంత్ కళ్ళు తెరిచి చూశాడు. జరగబోయే ప్రమాదం గ్రహించి, ఒక్క ఉదుటున లేచి, అదే వేగంతో రెప్పపాటు కాలంలో బలంగా సాహితి చేయి పట్టుకొని లాగేశాడు. ఆమె నిశాంత్ మీద.. మంచుగడ్డ ప్రవాహంలోకి ఒకేసారి పడ్డాయి. సాహితి అప్పటికే స్పృహ తప్పింది. శరీరం చల్లగా మారింది. శ్వాస తీసుకోవడం కష్టమయింది.

ఆమెని చేతుల మీద ఎత్తుకొని ఆశ్రమంలోకి తీసుకొచ్చాడు. సాహితికి నోటి ద్వారా కృత్రిమ శ్వాసని అందించాడు. అయినా వెచ్చబడలేదు ఆమె దేహం...

చప్పున ఒక ఆలోచన వచ్చిందతనికి.. ఆశ్రమవాసులవైపు చూసి, వాళ్లను వెళ్ళిపొమ్మని సైగ చేశాడు. సృష్టికార్యం సహాయంతో ఆమెకు జీవం పోశాడు.

అర్థగంట తర్వాత నీరసంగా కళ్ళు విప్పింది సాహితి. తనున్న స్థితి... జరిగిన సంఘటన అర్థమయింది. నెమ్మదిగా ఆమెని వదిలిలేచాడు నిశాంత్ ..

"సాహితి! నన్ను క్షమించు.. నీ పరిస్థితి విషమించకుండా..."

తప్పు చేసిన వాడిలా తలవంచుకున్నాడు.

సాహితి మౌనంగా లేచి కూర్చుంది... మాట్లాడబోయేంతలో సాధువు వచ్చారు. ఆయన్ని చూసి, చప్పున మోకాళ్ల మీద వంగి కూర్చొని మోహం దాచుకున్నాడు.

"నాయనా! విచారించవలసిన తప్పేమీ చేయలేదు నువ్వు. కాగల కార్యం గంధర్వులు తీర్చినట్లు ఆమె కోరిక నేరవేరే మార్గం సుగమమయింది. గృహస్థాశ్రీమాన్ని స్వీకరించు.. అదే ముక్తి మార్గం! సంసారిసుఖి.!...

అదృశ్యబంధమేదో మీ ఇద్దరి మధ్యనా ఉంది...

'కానీ... స్వామీ ఆ సమాజంలో నేను ఇమడగలనా! స్వార్థం విడనాడటం సాధ్యమా"

"మనిషి తలుచుకుంటే సాధ్యం కానిది లేదు నాయనా! మీ తండ్రిలా క్యాపిటలిస్టుగా మారి దోపిడీ వ్యవస్థను పెంచి పోషించే పద్ధతి నీకు నచ్చక విరాగిగా మారాలనుకున్న నీ నిర్ణయం సరయినది కాదు...

"అది కాదు స్వామి... "

"నీ ఆలోచనా సరళి నాకు అవగతమయింది. నీవు కలలు కనే.. ఊహించుకునే సమసమాజ నిర్మాణానికి నాందీ పలుకు.. ఎల్లవేళలా నీ భార్య నీకూ తోడు..నీడగా ఉండి నిన్ను నడిపిస్తుంది... నీ ఫ్యాక్టరీలలో కార్మికులందరిని వాటాదారులుగా మార్చు! కంపెనీ లాభాలను వాళ్లకు బోనసు రూపంలో తాత్కాలికంగా చెల్లించక, శాశ్వత పథకాలు ఒనగూడేలా వాళ్ళందరికి గృహాలు నిర్మించి ఇవ్వు.. వాళ్ళకి ఉచిత విద్యా, వైద్యసదుపాయాలు కల్పించు.. బాల కార్మికులకు విముక్తి ప్రసాదించి, వాళ్ల బంగారు బాల్యానికి చేయూతనిచ్చి, అక్షరాస్యులు ఉన్నత పౌరులుగా మారే అవకాశం కలిగించు...! స్త్రీలని వివక్షత మాని, పురుషులతో సమాన వేతనం అందేలా చెయ్యి! నిన్ను చూసి నీ మిత్రులు నలుగురు... వారి వెనుక పది మంది... ఆ తర్వాత వందమంది.. నీ ఆశయానికి అనుగుణంగా అడుగులు వేస్తూ వస్తారు. బంగారు బాటవైపు ఉజ్వల భవిష్యత్తువైపు నడవాలనుకునే వ్యక్తి మొదట ఒక్కడే..

నీ వెనుకే.. నీ అడుగులో అడుగు కలిపి కలిసి వస్తారు. నీ తోటి మనుషులు ...నీసాటి వ్యక్తులు... అనర్గళంగా చెపుకుపోతున్న సాధువు మాటలకు రెప్పవేయడం మరిచి వింటుండి పోయాడు నిశాంత్.

తనలో అస్తవ్యస్థంగా అస్పష్టంగా కదలాడే భావాలను వెలికిలాగి, వాటికి సమగ్రమైన నిర్దుష్టమైన రూపాన్ని.. ఆచరించాల్సిన విధానాన్ని విపులీకరించి... విశదీకరించి తనకు కర్తవ్యబోధ చేసి స్ఫూర్తినిచ్చిన ఆ మహానుభావుడికి చేతులెత్తి నమస్కరించాడు నిశాంత్ ..

"సాహితి! నీ వైద్యం ద్వారా ఎందరో పేదలకు... దీనులకు .. వ్యాధిపీడితులకు ఉపశమనం కలిగించాలి. నీకు చేతనయినంతలో వీలయినన్ని గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి.. బీదసాదలను ఆదుకో..

మానవ జీవితం ఒక పవిత్ర యాత్ర..దంపతులుగా మీరిద్దరూ దాన్ని నిష్కల్మషంగా, నిస్వార్థంగా... నీతివంతంగా .. ఆచరించండి...! విజయులై సమసమాజ స్థాపకులుగా... చిరకాలం వర్థిల్లండి.." ఆశీర్వించారు సాధువు... ప్రతి మనిషిలోను ఆధ్యాత్మిక భావనలు కలిగించి.. వారిని స్వార్థానికి దూరంగా ఉంచడానికి కూడా ప్రయత్నించునాయనా!" చివరి హితోక్తి చేశారు సాధువు...